క్లుప్తంగా

ట్రస్టు భవనానికి స్థలం వితరణ



స్థలం పత్రాలను అందిస్తున్న కృపాకర్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : ఆత్మకూరు మండల కేంద్రంలో పూర్వ విద్యార్థుల సేవా ట్రస్ట్ భవనం కోసం టీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు కాకి కృపాకర్‌రెడ్డి సుమారు రూ.10 లక్షల విలువ చేసే 3గుంటల స్థలాన్ని గురువారం విరాళమిచ్చారు. ఈ మేరకు స్థలానికి సంబంధించిన పత్రాలను ట్రస్ట్ గౌరవ అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రంగారెడ్డికి అందజేశారు. గతంలో పశువుల హాస్పిటల్, వాటర్ ప్లాంట్‌కు ఉచితంగా స్థలాలను ఇచ్చిన కాకి కృపాకర్‌రెడ్డికి ట్రస్ట్ తరఫున డాక్టర్ రంగారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పి.మల్లయ్య, పోరెండ్ల సత్యం, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిలిచిన 'భగీరథ' నీరు.. ప్రజల ఇబ్బందులు

అర్వపల్లి : మిషన్ భగీరథ నీళ్లు మూడు రోజులుగా నిలిచిపోవడంతో గ్రామాల్లో నీటికి కటకట ఏర్పడింది. నూతనకల్ మండలం చిల్పకుంట్లలోని ప్లాంట్‌లో సమస్య ఏర్పడటంతో నీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో జాజిరెడ్డిగూడెం, నాగారం రెండు మండలాలకు మిషన్ భగీరథ నీళ్లు బంద్ అయ్యాయి. ఈ నీళ్లు రాక ప్రజలు అవస్థలపాలవుతున్నారు. అయితే పంపులు చెడిపోవడంతో నీళ్లు నిలిపివేశారు. కొత్త పంపులు ఏర్పాటు చేసే పనులు జరుగుతున్నాయి. ఈ మరమ్మతులు పూర్తయ్యే వరకు మరో మూడు, నాలుగు రోజులు పడుతుందని మిషన్ భగీరథ అధికారులు తెలిపారు. వెంటనే మరమ్మతులు చేయించి నీటిని పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు.

అవార్డు గ్రహీతకు సన్మానం



వెంకటేశ్వర్లును సన్మానిస్తున్న సర్పంచ్, ఎంపీటీసీ, తదితరులు

పెన్‌పహాడ్ : కీర్తి ఆర్ట్స్ ద్వారా స్వామి వివేకానంద జాతీయ పురస్కారం స్వీకరించిన మండల పరిధిలోని గూడెపుకుంట తండాకు చెందిన సబ్ ఇంజినీర్ భూక్య వెంకటేశ్వర్లును ఆ తండావాసులు గురువారం పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భూక్య భద్రికరవీందర్, ఎంపీటీసీ ధీరావత్ నాగునాయక్, డాక్టర్ గునగంటి పిచ్చయ్య, యాదగిరి, గుగులోతు లచ్చిరాం, సైదా, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

పశువులకు గర్భకోశ చికిత్సలు చేయించాలి

నాగారం : రైతులు తమ పశువులకు గర్భకోశ వ్యాధి నివారణ చికిత్సలు తప్పనిసరిగా చేయించాలని వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో పశుసంవర్థక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గర్భకోశ వ్యాధుల నివారణ చికిత్స శిబిరాన్ని గురువారం ఆమె ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, ఎంపీడీఓ జి.శోభారాణి, ఎంపీఓ ధార శ్రీనివాస్, పశువైద్య శాఖ ఏడీ రవిప్రసాద్, మండల పశువైద్యాధికారి డాక్టర్ బత్తుల రవి, కార్యదర్శి అరుణ్, జేపీఓ నాగరాజు, ఎల్‌ఎస్‌ఏ మురళీ, మధుసూదన్, రైతులు కొమరయ్య, బయ్యం అర్వపల్లి, విక్రమ్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతులు అప్రమత్తంగా ఉండాలి

మద్దిరాల : పశువులకు వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని మండల పశువైద్యాధికారి అసిఫా అన్నారు. మండల పరిధిలోని రామచంద్రాపురంలో పశువులకు గర్భకోశ వ్యాధుల చికిత్స కోసం గురువారం వైద్యశిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వెలుగు వెంకన్న, ఎంపీటీసీ నాగెల్లి శ్రీలత శ్రవణ్‌కుమార్, డాక్టర్ నరేష్, ఏడీ.రవి ప్రసాద్, ప్రమీలా, గోపాల మిత్రలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

అర్వపల్లి : ఎనిమిది నెలలలోపు దూడలకు బ్రూసెల్లోసిస్ వ్యాధి రాకుండా రైతుల టీకాలు వేయించాలని తిమ్మాపురం పశువైద్యశాల వీఎల్‌ఓ కేఎస్‌ఎస్ పద్మ అన్నారు. వేల్పుచర్ల గ్రామంలో గురువారం 8నెలలలోపు దూడలకు టీకాలు వేశారు. కార్యక్రమంలో సర్పంచ్ ఖమ్మంపాటి కరుణాకర్, రైతులు పాల్గొన్నారు.

బంటు కృష్ణయ్యకు డాక్టరేట్



డాక్టరేట్ అందుకుంటున్న బంటు కృష్ణయ్య

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెందిన బంటు కృష్ణయ్యకు పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ జర్నలిజంలో పీహెచ్‌డీ (డాక్టరేట్) ప్రకటించింది. తెలుగు న్యూస్ ఛానల్స్‌లో ఉదయం ప్రసారమయ్యే 'రాజకీయ చర్చలు – ఒక అధ్యయనం' అన్న పరిశోధనాంశంతో ఆచార్య కడియాల సుధీర్‌కుమార్ పర్యవేక్షణలో పరిశోధనకు డాక్టరేట్ పొందాడు.

హరితహారానికి సన్నద్ధం

- తొమ్మిదో విడతకు ఏర్పాట్లు పూర్తి
- మద్దిరాల మండలంలో 2లక్షల మొక్కలు నాటడమే లక్ష్యం

మద్దిరాల : రాష్ట్రంలో అడవుల శాతాన్ని పెంచేందుకు రాష్ట్ర ప్రభుత్వం హరితహారం కార్యక్రమాన్ని చేపట్టింది. ఇందులో భాగంగా తొమ్మిదో విడత హరితహారం కార్యక్రమానికి అధికారులు సన్నద్ధమవుతున్నారు. ఉపాధిహామీ పథకంలో భాగంగా మండలంలోని ప్రతి గ్రామంలో నర్సరీ ఏర్పాటు చేసి అందులో మొక్కలను పెంచేందుకు పక్కాగా అధికారులు చర్యలు చేపడుతున్నారు.

గ్రామానికో నర్సరీ..

మండలంలోని మొత్తం 15గ్రామపంచాయతీలు ఉండగా ప్రతి గ్రామపంచాయతీకి ఒక నర్సరీ ఏర్పాటు చేశారు. ఈ నర్సరీల్లో మొక్కలు పెంచేందుకు వాటి సంరక్షణకు వనసేవకుడిని ఉపాధిహామీ పథకంలో భాగంగా నియమించారు. అదే విధంగా నర్సరీల పర్యవేక్షణ గ్రామాల్లో ప్రభుత్వం గ్రామపంచాయతీలకు అప్పగించింది. మండలంలో మొత్తం నర్సరీల ఏర్పాటును గ్రామపంచాయతీల ఆధ్వర్యం



కుక్కడంలో ఏర్పాటు చేసిన నర్సరీ

లో పర్యవేక్షణ చేయిస్తున్నారు. మండలంలో మొత్తం 2లక్షల మొక్కలు నాటేందుకు అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. దాదాపు ఇప్పటికి వరకు అన్ని గ్రామపంచాయతీల్లోని నర్సరీల్లో బ్యాగ్ ఫిలింగ్ పనులు దాదాపు పూర్తి చేశారు. ఈ వారం రోజుల్లో బ్యాగుల్లో విత్తనాలను విత్తే కార్యక్రమం చేపట్టనున్నారు. నర్సరీల్లో కూలీలను ఎప్పటికప్పుడు సమన్వయపరుస్తూ అధికారులు ముందుకు సాగుతున్నారు.

అన్నిరకాల మొక్కలు సిద్ధం..

పూలు, పండ్ల మొక్కలతో పాటు నీడనిచ్చే మొక్కల పెంపకం చేపడుతున్నట్లు సంబంధిత అధికారులు వెల్లడించారు. జూన్ వరకు పంపిణీకి సిద్ధం చేసేందుకు అధికారులు ముందుకు సాగుతున్నారు. 9వ విడత హరితహారం కార్యక్రమం విజయవంతం చేసేందుకు తగిన చర్యలు చేపడుతున్నారు.

లక్ష్యం మేరకు మొక్కలు సిద్ధం చేస్తున్నాం



9వ విడత హరితహారంలో భాగంగా మండలంలో మొత్తం 15గ్రామాల్లో నర్సరీలను ఏర్పాటు చేశాం. నర్సరీల్లో బ్యాగుల్లో మట్టిని నింపడం పూర్తి చేశాం. త్వరలోనే విత్తనాలు పెట్టి వివిధ రకాల మొక్కలు నాటేందుకు చర్యలు చేపడుతున్నాం. మొక్కలు అందుబాటులో ఉండేందుకు ఊరికో నర్సరీని ఏర్పాటు చేస్తున్నాం. గ్రామాల్లో నాటే లక్ష్యాన్ని బట్టి మొక్కలు సిద్ధం చేస్తున్నాం.

– గుండు వెంకన్న, ఏపీఓ

పారిశుద్ధ్య కార్మికుడికి మంత్రి నివాళి



లచ్చయ్య మృతదేహానికి నివాళులర్పిస్తున్న మంత్రి

ఆత్మకూర్(ఎస్) : మండల పరిధిలోని బొప్పారం గ్రామపంచాయతీ సర్పంచ్ ఇందూరు యల్లయ్య తండ్రి, పారిశుద్ధ్య కార్మికుడు ఇందూరు లచ్చయ్య అనారోగ్యంతో బుధవారం రాత్రి మృతిచెందాడు. దీంతో లచ్చయ్య కుటుంబ సభ్యులను రాష్ట్ర విద్యుత్‌శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పరామర్శించి మృతదేహానికి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల గ్రామపంచాయతీ సిబ్బంది యూనియన్ తరఫున రూ.5వేల ఆర్థికసాయం అందించారు. బాధిత కుటుంబ సభ్యులను ఎంపీడీఓ మల్సూర్ నాయక్ పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సంజీవ, జెడ్పీ వైస్ చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, వైస్ చైర్మన్ బొల్లె జానయ్య, బీఆర్‌ఎస్ మండల యూత్ అధ్యక్షుడు తంగెళ్ల మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు సానబోయిన రజిత సుధాకర్, కాసాని అరుణ హనుమంతు, బషీర్, ఉపసర్పంచ్ సోమిరెడ్డి దేవేందర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్లు భద్రాచరి, గోపగాని మల్లయ్యగౌడ్, మండల గ్రామ పంచాయతీ సిబ్బంది అధ్యక్షుడు బండారు సైదులు, ప్రధాన కార్యదర్శి బొడ్డు పీటర్, ఉపాధ్యక్షుడు పిడమర్తి ప్రసాద్, జిల్లా గౌరవ అధ్యక్షుడు కొచ్చెర్ల అశోక్, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో నష్టపోయిన టెండర్‌దారుడు

చివ్వెంల : మండల పరిధిలోరి దురాజ్‌పల్లి శ్రీ లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతరలో భాగంగా బస్టాప్ పక్కన ఎగ్జిబిషన్, సర్కస్, వీడీస్టాల్స్, దుకాణాలు ఏర్పాటు చేయుటకు ఈ నెల 11న సూర్యాపేట మున్సిపాలిటీ కార్యాలయంలో వేలంపాట నిర్వహించారు. అయితే అదే గ్రామానికి చెందిన నల్లబోతు నాగరాజు రూ.11 లక్షలకు టెండర్ కైవసం చేసుకున్నాడు. కానీ స్థలంలో విద్యుత్ వైర్లు ఉండటంతో ఎగ్జిబిషన్ నిర్వహణకు వచ్చిన వారు తిరిగి వెళ్లిపోయారు. దీంతో టెండర్‌లో తనకు సరైన స్థలం కేటాయించలేదని నాగరాజు గురువారం మున్సిపల్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశాడు. తనకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశాడు. లేకుంటే కోర్టును ఆశ్రయిస్తానని తెలిపారు.

ఆయిల్‌పామ్ సాగుతో లాభాలు



మాట్లాడుతున్న ఉద్యాన శాఖ అధికారి స్రవంతి

తిరుమలగిరి : రైతులు ఆయిల్‌పామ్ పంటలను సాగు చేస్తే అధిక ఆదాయం పొందవచ్చని తుంగతుర్తి ప్రాంతీయ ఉద్యాన శాఖ అధికారి బి.స్రవంతి తెలిపారు. తిరుమలగిరి మండలం జలాల్‌పురం గ్రామంలో పతాంజలి ఫుడ్ లిమిటెడ్ కంపెనీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో ఆమె పాల్గొని మాట్లాడారు. రైతులు వరి ప్రత్యామ్నాయంగా ఆయిల్‌పామ్ పంటను సాగు చేసుకోవాలని సూచించారు. ఆయిల్‌పామ్ సాగు చేసే రైతులకు ప్రభుత్వపరంగా అన్ని విధాలుగా రాయితీలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ రాయితీలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కె.వెంకన్న, గ్రామ కార్యదర్శి ఎం.రాధిక, కంపెనీ మేనేజర్ హరీష్, శశికుమార్, ముత్యంరాజు, సైదులు, భద్రాచలం, దాచేపల్లి వెంకన్న, రవి, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

వరిలో నీటి యాజమాన్యంపై అవగాహన

తుంగతుర్తి : రైతులు వరిసాగులో నీటి యాజమాన్య పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు పొందవచ్చని డీసీసీబీ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. కోర్ కార్బన్ ఎక్సోల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్, హైదరాబాద్ స్వామి వివేకానంద గ్రామీణాభివృద్ధి సంస్థ నల్లగొండ వారి ఆధ్వర్యంలో గురువారం మండల కేంద్రంలో రైతులకు తడి, పొడి విధానంలో వరిసాగుపై అవగాహన కల్పించి మాట్లాడారు. తడి పొడి విధానంలో వరిసాగు చేస్తే ఎరువుల ఖర్చు తగ్గుతుందని తెలిపారు. నాటు వేసిన రెండు వారాల తరువాత తడిపొడి విధానం అవలంభించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చెరుకు



మాట్లాడుతున్న గుడిపాటి సైదులు

సృజన పరమేష్, సీసీ ఎక్స్ మేనేజర్ జాసన్ అలీ, యాకూబ్‌నాయక్, ఓరుగంటి సత్యనారాయణ, గుండగాని సూర్యప్రకాశ్, వెంకన్న పాల్గొన్నారు.

శిలాఫలకం ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



శిలాఫలకాన్ని చూపుతున్న నాయకులు

తుంగతుర్తి : మండల పరిధిలోని వెంపటి గ్రామంలో తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని ధ్వంసం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాపూజీ రజక సంఘం గ్రామ అధ్యక్షుడు ఐతరాజు అంజయ్య డిమాండ్ చేశారు. వెంపటి గ్రామంలో ధ్వంసమైన శిలాఫలకాన్ని గురువారం ఆయన పరిశీలించి మాట్లాడారు. గ్రామంలో గుర్తు తెలియని వ్యక్తులు ఉద్దేశపూర్వకంగానే చాకలి ఐలమ్మ శిలాఫలకాన్ని ధ్వంసం చేశారని ఆరోపించారు. దుండగులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ విషయంపై తుంగతుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఆయనతోపాటు భోనగిరి లక్ష్మీనారాయణ, మడిపెద్ది ముత్తయ్య, కొమరయ్య, బుచ్చిరాములు, వెంకన్న, వీరస్వామి, రాములు ఉన్నారు.

ఐదు ఇసుక ట్రాక్టర్లు సీజ్



పట్టుబడిన ఇసుక ట్రాక్టర్లు

తిరుమలగిరి : తిరుమలగిరి, తాటిపాముల గ్రామాల శివారులో బిక్కేరు వాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ఐదు ట్రాక్టర్లను పట్టుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ శివకుమార్ గురువారం తెలిపారు. పర్మిషన్ లేకుండా ఇసుక తరలిస్తే కేసులు నమోదవుతాయని హెచ్చరించారు.

5నుంచి లక్ష్మీతిరుపతమ్మ గోపయ్య జాతర

- చీదెళ్లలో 11వరకు ఉత్సవాలు
- పెద్ద సంఖ్యలో తరలిరానున్న భక్తజనం

పెన్‌పహాడ్ : మండలంలోని చీదెళ్ల గ్రామంలో ఈ నెల 5వ తేదీ నుంచి 11వ తేదీ వరకు శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్య స్వాముల జాతర జరుగనుంది. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు శ్రీలక్ష్మి తిరుపతమ్మగోపయ్య స్వామి దేవాలయాన్ని ముస్తాబు చేశారు. కృష్ణా జిల్లా పెనుగంచిప్రోలు జాతరను తలపించే విధంగా జరిగే ఈ జాతర మాఘశుద్ధ పౌర్ణమి రోజున ప్రారంభం అవుతుంది. ఈ జాతరకు జిల్లా నుంచే గాక కృష్ణా, వరంగల్, ఖమ్మం, గుంటూరు, హైదరాబాద్ జిల్లాల నుంచి కూడా వేలాది మంది భక్తులు తరలిరానున్నారు. ఈ జాతరలో ప్రభ బండ్ల ఊరేగింపు విశిష్టత చోటు చేసుకుంటుంది. ఆలయం ఆవరణలోని గంగమ్మ తల్లి, నాగులదేవత వద్ద కూడా భక్తులు ప్రత్యేక పూజలు చేస్తారు. ఇక్కడికి వచ్చిన భక్తులకు సంతానం లేని వారికి సంతానం కలుగుతుందనే నమ్మకం ఉంది.

వేడుకలు ఇలా..

ఈ నెల 5న చీదెళ్లలో దేవతామూర్తుల ఉత్సవ విగ్రహాల ఊరేగింపు, 6న కోలాటాలతో ప్రభబండ్ల ఊరేగింపు, తంగెళ్లగూడెంలో అమ్మవారి ఊరేగింపు, 7న మహిళా కోలాటాల ప్రదర్శన, 8న తెలుగు రాష్ట్రాల స్థాయి ఇన్విటేషన్ కబడ్డీ పోటీలు, చెట్లముకుందాపురంలో అమ్మవారి ఊరేగింపు, కేకే ఈవెంట్స్ నర్సారావుపేట వారిచే మ్యాజిక్ షో, మిమిక్రీ, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 9న రామన్నగూడెంలో అమ్మవారి ఊరేగింపు, కేకే ఈవెంట్స్ వారి ఆధ్వర్యంలో జబర్దస్త్, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ కార్యక్రమాలు, 10న ఇన్విటేషన్ కబడ్డీ క్రీడలు ఫైనల్స్, జయశ్రీ ఆర్కెస్ట్రా నర్సారావుపేట ఆటాపాట కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 11న శ్రీలక్ష్మీ తిరుపతమ్మ గోపయ్య స్వాముల కల్యాణ మహోత్సవం (చంద్రపట్నం) నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మోదుగు నర్సిరెడ్డి, సర్పంచ్ పరెడ్డి సీతారాంరెడ్డి తెలిపారు. జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు.



శ్రీలక్ష్మీతిరుపతమ్మ గోపయ్యస్వాముల ఆలయం

అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం



జాతర ఉత్సవాల సందర్భంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలుగకుండా ఏర్పాట్లు చేస్తున్నాం. భక్తులను ఉత్తేజపరిచేందుకు జబర్దస్త్ కామెడీ షో, డ్యాన్స్ బేబీ డ్యాన్స్ ప్రోగ్రాంలు ఏర్పాటు చేయిస్తున్నాం.

– మోదుగు నర్సిరెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్

వన నర్సరీ, పల్లె ప్రకృతి వనాల పరిశీలన

తిరుమలగిరి : మండలంలోని పలు గ్రామాల్లో గురువారం గ్రామ పంచాయతీ పరిధిలో ఏర్పాటు చేసిన వన నర్సరీలను, పల్లె ప్రకృతి వనాలను ఎంపీడీఓ ఉమేష్‌చారి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నర్సరీల్లో మొక్కలను జాగ్రత్తగా పెంచాలని సూచించారు. జూన్ మాసంలో హరితహారం కార్యక్రమంలో అన్ని గ్రామాల్లో మొక్కలను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కరుణాకర్, సిబ్బంది పాల్గొన్నారు.



మామిడాలలో వన నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీఓ ఉమేష్‌చారి

అధ్యయనోత్సవాలు ప్రారంభం



స్వామి, ఆళ్వార్ల విగ్రహాలకు ఊరేగింపు నిర్వహిస్తున్న అర్చకులు, భక్తులు

అర్వపల్లి : అర్వపల్లిలోని శ్రీయోగానందలక్ష్మీనర్సింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి అధ్యయనోత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా తొళ్లక్కం, ద్రవిడ వేదపఠనం నిర్వహించారు. పల్లకిలో ఆళ్వార్లు, దేవరాజ వాహనంపై నర్సింహస్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను ఉంచి ఆలయంలోని నాలుగు మాడ వీధుల్లో మూడుసార్లు ప్రదక్షిణలు చేశారు. అధ్యాపకులచే ద్రవిడ ప్రబంధ పారాయణం జరిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దావుల వీరప్రసాద్‌యాదవ్, చైర్మన్ విద్యాసాగర్, బైరబోయిన రామలింగయ్య, కసుకు శ్రీనివాస్, ఆలయ అర్చకులు విఖనసలక్ష్మీనర్సింహాచార్యులు, రాంబాబుఅయ్యంగార్, యోగానందదీక్షితులు, పవన్‌కుమార్, సాయిరాం, స్థానాచార్యులు జియర్ వెంకటనర్సింహాచార్యులు, భరతాచార్యులు, భక్తులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



తిరుమలగిరిలో కంటి అద్దాలు అందజేస్తున్న కౌన్సిలర్ సంకెపల్లి జ్యోతినరోత్తమ్‌రెడ్డి



నాగారం : డి.కొత్తపల్లిలో వైస్ ఎంపీపీ మణిమాలకు అద్దాలు పంపిణీ చేస్తున్న వైద్యులు



తుంగతుర్తి : గొట్టిపర్తిలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ కవిత

తుంగతుర్తి : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ గుండగాని కవిత రాములుగౌడ్ అన్నారు. గురువారం గొట్టిపర్తి గ్రామంలో కంటివెలుగు శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తాటికొండ సీతయ్య, సర్పంచ్ చంద వెంకన్న, ఎంపీటీసీ కేతిరెడ్డి లతారెడ్డి, డాక్టర్ నాగునాయక్, ఉపసర్పంచ్ హరిబాబు, సోమన్న, యాదగిరి, పీహెచ్‌ఎన్ సైదమ్మ, వైద్యసిబ్బంది, ఆశలు పాల్గొన్నారు.

నాగారం : అంధత్వ నివారణకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటివెలుగు శిబిరంలో ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని జిల్లా వ్యాధినిరోధక టీకాల అధికారి డాక్టర్ పెండెం వెంకటరమణ, వైస్‌ఎంపీపీ గుంటకండ్ల మణిమాల అన్నారు. గురువారం మండల పరిధిలోని డి.కొత్తపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన కంటి వైద్యశిబిరాన్ని వారు ప్రారంభించి మాట్లాడారు. రాష్ట్రంలో సంపూర్ణ అంధత్వ నివారణకు ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. ప్రజలు తమకు కేటాయించిన తేదీన వచ్చి కంటి పరీక్ష చేయించుకోవాలని సూచించారు. కంటి వైద్యశిబిరంలో ఉచితంగా మందులు, కళ్లజోళ్లు పంపిణీ చేస్తారని, అవసరమైన వారికి ఉచితంగా కంటి ఆపరేషన్లు చేస్తారని తెలిపారు. అనంతరం కంటి వెలుగు శిబిరంలో 173 మందికి కంటి పరీక్షలు నిర్వహించి, 80 మందికి ఉచితంగా కళ్లజోళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ యారాల నర్సింహారెడ్డి, కంటివెలుగు మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీఓ జి.శోభారాణి, ఎంపీఓ ధార శ్రీనివాస్, డాక్టర్ హర్షవర్ధన్, అప్తోమెటిస్ట్ డాక్టర్ కె.ఉమ, కార్యదర్శి అరుణ్, వైద్య సిబ్బంది వినోద, ధనమ్మ, యాదగిరి, ఆశలు పాల్గొన్నారు.

కంటి వెలుగు శిబిరాల పరిశీలన

తిరుమలగిరి : పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేయించుకోవాలని 12వ వార్డు కౌన్సిలర్ సంకెపల్లి జ్యోతినరోత్తమ్‌రెడ్డి కోరారు. 12వ వార్డులో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి మల్లెల వందన, సీహెచ్‌ఓ బిచ్చునాయక్, క్యాంపు డాక్టర్ వాసవి, సంధ్యారాణి, మున్సిపల్ మేనేజర్ ఖదీర్, ఆశలు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : అడివెంల గ్రామ మత్స్య సహకార సంఘం సభ్యుడు నల్ల నర్సయ్య తండ్రి శ్రీరాములు ఇటీవల మరణించాడు. దీంతో బాధిత కుటుంబానికి మత్స్య సంఘం ఆధ్వర్యంలో గురువారం రూ. 8వేల ఆర్థికసాయాన్ని సంఘం చైర్మన్ పిట్టల జానయ్య అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం కార్యదర్శి బంటు యాదగిరి, ఉపాధ్యక్షుడు బండారు నాగరాజు, మంగ లక్ష్మయ్య, తరాజుల సైదులు, ఎడ్ల సైదులు, సభ్యులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల పరిధిలోని ముక్కుడుదేవులపల్లి గ్రామానికి చెందిన నారపాక దుర్గమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందింది. దీంతో బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు, గ్రామ ఉపసర్పంచ్ బయ్య వెంకన్న గురువారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థికసాయం అందించారు.

పెన్‌పహాడ్ : అనాజిపురం గ్రామానికి చెందిన పేద విద్యార్థి అనుములపురి భరత్ పైచదువుల కోసం టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి గురువారం ఆర్థికసాయం అందజేశారు. నిరుపేదలను ఆదుకోవడానికి దాతలు ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షఫీఉల్లా, స్వామి నాయుడు, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌తో పేద, మధ్యతరగతి ప్రజల్లో నిరాశ

దురాజ్‌పల్లి : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ నిరుద్యోగులను, రైతులను, మధ్యతరగతి వర్గాలను నిరాశ పరిచిందని పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పీడీఎస్‌యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని విక్రమ్ భవన్‌లో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. దేశంలో కీలకమైన వ్యవసాయ రంగానికి తగిన కేటాయింపులు లేవన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంజీ, సింహాద్రి, జీవన్, వాజీద్, పద్మ, శైలజ, హుస్సేన్, రవి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ శక్తులకు అనుకూలమైన బడ్జెట్..

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా ఉందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గన్నా చంద్రశేఖర్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ధర్మ భిక్షం భవనంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎల్లావుల రాములు, జిల్లా కార్యవర్గ సభ్యుడు మండవ వెంకటేశ్వర్లు, పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గోపగాని రవికుమార్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రతుల దహనం..

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో పేద మధ్యతరగతి వారికి ఎలాంటి ప్రయోజనం లేదని నిరసిస్తూ గురువారం న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక చంద్ర పుల్లారెడ్డి విజ్ఞాన కేంద్రం ఎదుట బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి. కోటేశ్వరరావు, సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్ కుమార్, ఐఎఫ్‌టీయూ జిల్లా కార్యదర్శి గంటా నాగయ్య, ఏఐకేఎంఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పి. లక్ష్మయ్య, బొడ్డు శంకర్, పీవైఎల్ జిల్లా కార్యదర్శి కునుకుంట్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.

దళితులకు ద్రోహం చేసిన కేంద్ర బడ్జెట్..

బడ్జెట్‌లో దళితులకు బీజేపీ ప్రభుత్వం ద్రోహం చేసిందని కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కోట గోపి విమర్శించారు. గురువారం జిల్లా కేంద్రంలో బడ్జెట్ ప్రతులను దహనం చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు మర్రి నాగేశ్వరరావు, జిల్లా సహాయ కార్యదర్శి, పిండికి నాగమణి, టేకుల సుధాకర్, జిల్లా నాయకులు ఏసు, రవి పాల్గొన్నారు.

దిష్టిబొమ్మ దహనం

నూతనకల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌కు వ్యతిరేకంగా సీపీఎం ఆధ్వర్యంలో చిల్పకుంట్ల గ్రామంలో గురువారం దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి కందాల శంకర్‌రెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ సంపన్న వర్గాలకు అనుకూలంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు బొజ్జ శ్రీను, కూసు సైదులు, సామ వెంకట్‌రెడ్డి, పోలెపాక నగేష్, సామ సురేందర్‌రెడ్డి, బాదగాని సోమయ్య, సుంకిరెడ్డి జనార్దన్‌రెడ్డి, కూసు గోపాల్, జటంగి లింగయ్య పాల్గొన్నారు.



దురాజ్‌పల్లి : బడ్జెట్ ప్రతులు దహనం చేస్తున్న సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు



దురాజ్‌పల్లి : మాట్లాడుతున్న గన్నా చంద్రశేఖర్



దురాజ్‌పల్లి : మాట్లాడుతున్న రేణుక



దురాజ్‌పల్లి : బడ్జెట్ ప్రతులను దహనం చేస్తున్న కేవీపీఎస్ నాయకులు



నూతనకల్ : ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న సీపీఎం నాయకులు

సంక్షిప్తంగా..

వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు

పెన్‌పహాడ్ : మండల పరిధిలోని దూపహాడ్ గ్రామంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపెల్లి సైదులు మాట్లాడారు. కేంద్ర బడ్జెట్‌లో ఉపాధి హామీ పథకానికి నిధులు గతం కంటే తగ్గించి బీజేపీ ప్రభుత్వం కూలీల నోట్లో మట్టి కొట్టిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు సిరికొండ శ్రీను, సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు రణపంగ కృష్ణ, గుంజా వెంకటేశ్వర్లు, బుచ్చిరాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా రంజక బడ్జెట్

నూతనకల్ : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రజారంజకంగా ఉందని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కాప రవి అన్నారు. గురువారం ఆయన నూతనకల్ మండల కేంద్రంలో మాట్లాడారు. బడ్జెట్‌లో అన్ని రంగాలకు నిధులు కేటాయిస్తూ ప్రజాభివృద్ధి కోసం బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు మద్ది సంజీవరెడ్డి, జక్కుల ఉప్పలయ్య, కొత్తపల్లి అనంతరెడ్డి, వెంకటేశ్వర్లు, కప్పల సత్యం పాల్గొన్నారు.

ఆశ్రమంలో అన్నదానం

నాగారం : ఫణిగిరి మదర్‌థెరిస్సా మానసిక వికలాంగుల ఆశ్రమంలో రాష్ట్ర ప్రభుత్వ రిటైర్డు ఉద్యోగుల సంఘం మండల ఉపాధ్యక్షుడు వంగాల నర్సయ్య తన జన్మదినం సందర్భంగా అనాథలకు గురువారం అన్నదాన నిర్వహించారు. ఫణిగిరి జెడ్పీహెచ్‌ఎస్‌లో విద్యార్థులకు జామెట్రీ బాక్స్‌లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ నర్సింహారావు, హెచ్‌ఎం నారాయణ, కేతిరెడ్డి రవీందర్‌రెడ్డి, ఎస్‌ఎంసీ చైర్మన్ జాన్‌ప్రసాద్, సుదర్శన్‌రావు, నర్సయ్య, సత్యనారాయణ, రెహ్మాన్‌అలీ పాల్గొన్నారు.